


వనకవికట్లు మన్తుగా లోకమంతా పరుచు కుంటున్నవేళ.

"ఇదుగో, మీ కెక్కడ్నుంచో టెలిగ్రాం !" వళ్లోకి విసిరింది రాధ.

"క్రింద సంతకమెవరిదో చూడు !" గోపాలం సోఫాలో వాలిన మత్తులోంచి అడిగాడు.

"టెలిగ్రాంలో సంతకాలుండవు, పేర్లు రాస్తారంతే !" రాధ టెలిగ్రాం విప్పుతూ నవ్వింది.

"పరాచికాలు తర్వాతగాని, ఎవరి కొంప మునిగిందో చూడు ముందర !" గోపాలం కళ్ళు తెరవకుండానే మొగం చిట్లించి విసుక్కున్నాడు.

"నాన్న దగ్గర్నుంచి, మన్నిద్దర్నీ ఉన్న పళంగా వచ్చెయ్యమంటున్నారు."

గోపాలం, నాలుగడుగుల దూరంలో ఆటం బాంబు పేలినట్టు ఉలిక్కిపడి లేచాడు, "ఏదీ ఏదీ" అంటూ.

"పాపతో వెంటనే వచ్చెయ్యి — మామ"

"ఈ మధ్యెప్పుడూ పెళ్లి, పండగ, బారసాల, వగైరాలేం లేవే ? ఎందుకు రమ్మంటున్నట్టు ?" గోపాలం తనలో తానే అనుకుంటున్నట్టు బయటి కనేశాడు.

గోపాలం చాలా అవసరంగా ఆమెతో మాటాడా లనుకున్నప్పుడు రాధ చెక్కేసి కూర్చుంటుంది. ఆవేళకూడా సరిగ్గా అలాగే తన కేం పట్టనట్టు వంటింట్లోకెళ్లి ఏదో సర్దడం మొదలెట్టింది. మామూలుగానే గోపాలం కాళ్లీడ్చుకుంటూ వెనకాలే పోయి గడపమీద కూలబడ్డాడు.

"అదికాదు రాధా !"

"ఏదికాదు ?" విసురుగా తిప్పికొట్టింది.

"ఇప్పుడెందు కెళ్లడం, అక్కడికి ?"

"ఎందుకంటే ఏం చెప్పను ! పోనీ, రావడం లేదని రాసిపారెయ్యండి."

గోపాలం తికమక పడ్డాడు. రాధ సరిగా సహక రించడంలేదు. ఇంక ఆమెని దార్లోకి తీసుకు రావడం బ్రహ్మతరంగాదు; తన తరం అంతకన్నా కాదు.

పెద్ద మామంటే గోపాలానికి హడల్. ఆయన మాట కెదురుచెప్పి ఎవరూ నిలబడలేరు; గోపాలం అసలు బతకలేడు. వెళ్లక తప్పలేదు.

"ఏంరా బడుద్ధాయి ! అలా చిక్కిపోయావు ? ఊరుమీదపడి అడ్డగాడిదలా తిరుగుతున్నావా ?" యింట్లో కడుగు పెడుతున్న గోపాలాన్ని చూసి పలక రించాడు, మామ.

ఆయన మాట కొంచెం పెళుసుగాని, హృద యం నవనీతం అనుకున్నాడు గోపాలం. హిహిహి భాషలో సమాధానంలాంటిది వదిలి లోపలికి వెళ్లి పోయాడు.

మామయ్య ధోరణి చూస్తే మూడ్స్‌లో ఉన్నట్టు లేదు. ఎదటబడ్తే తను ఫస్ట్‌ఫారంనుంచి బార్ కౌన్సిల్‌దాకా ఏ పరీక్ష ఎన్నేళ్ళు కష్టపడి నెట్టు కొచ్చిందీ, ఎప్రెంటిస్‌గా కోర్టులో చేసినదంతా అందరి యెదటా వల్లిస్తాడు. ఎందుకేనా మంచి దని, మధ్యాహ్నం భోజనం, నిద్ర, [illegible]డు గంటల కాఫీ, అన్నీ మేడమీదే కానిచ్చేసి మొ[illegible]వాటేశాడు గోపాలం.

ఏ మాట కా మాట చెప్పుకోవాలి, రాధ యింటి దగ్గరైతే అప్పుడప్పుడు కొంచెం మోతాదుమించిన తిక్కలో పోతూంటుంది. కాని యిక్కడైతే సిన సైన అర్ధాంగి. తనేం చెప్తే అంతే. తనే జీవితసర్వ స్వం అన్నట్టు కనబడుతుంది. ఒక్క మామయ్యని తప్పించి యింట్లో యింకెవర్నీ పల్లెత్తు మాట అననీయదు తనమీద. అసలు రాధే లేకపోతే తన బతుకు అంధకార బంధురం, చీకటి గుయ్యారం, తిమిరలోక విహారం. ఇంకా యిలాంటిదే యేదో అయిపోయేదనుకునేంతలో —

"నాన్న మిమ్మల్ని పిలుస్తున్నారు !" అంటూ రాధ వచ్చి గుమ్మంలో నిలబడింది.

"నిద్ర పోతున్నానని చెప్పక పోయావా ?"

"ప్రొద్దున్న రాగానే, అడిగితే అదే చెప్పాను. మధ్యాహ్నం అంతే. ఇంకెప్పుడూ అలాగే అంటే యిదేదో జబ్బనుకొని ఆయనే పైకొస్తారు." రాధ నవ్వింది.

అంతకన్నా ఘోర ప్రమాదం యింకోటుండదు! ఈ సిగరెట్ టిన్లు, హాలివుడ్ మాగజిన్లు, హత్యా సాహిత్యం—యిదంతా చూస్తే .... బాబోయ్,

గోపాలం గబగబా దిగి వెళ్లాడు. హాల్లో యింకెవరూ లేరు. ఆయనొక్కడే ముసిలి సింహంలా నాలుకుర్చీనిండా సాగి పడుకొన్నాడు. మొగం ప్రశాంతంగా ఉంది. కళ్లు అర్ధనిమీలితాలయి గోడమూలకేసి చూస్తున్నాయి.


"గాడ్ యీజ్ గ్రేట్ ! గాడ్ యీజ్ గ్రేట్! దేవుడు నిజంగా చాలా గొప్పవాడు !" అనుకొని గుండెలమీద బొత్తాంలు వలుపుకుంటూ ఎదు రుగ్గా ఓ కుర్చీలో కూలబడ్డాడు. పదడుగుల దూరంలో రాధ నిలబడింది.

"ఇలా వచ్చి కూచో అమ్మా!" రాధని దగ్గరకి పిల్చాడు ముసలాయన. రాధ తండ్రిపక్క కుర్చీలో కూర్చుంది. అలాంటి పరిస్థితుల్లో రాధ నిజంగా బుల్లి పాపాయిలాగే అమాయకంగా ఏమీ ఎరగని దానిలా నడుచుకొంటుంది.

కాసేపు భయంకర నిశ్శబ్దం. గోపాలం 'గోళ్లు కొరుక్కుందా' మనుకొన్నాడు కాని మామయ్య మండిపడ్తాడని గోడమీద బల్లికేసి చూడసాగాడు.

"చూడు మామా ! ఆ బల్లి పురుగుల్నెలా తింటోందో!......దేవు డిలా ఒకర్ని మింగి యింకోర్ని బతకమనెందుకు రాశాడో ?" గోపాలం ఏదో మాట్లాడాలని కొంచెం ఉన్నత స్థాయిలోనే మొద లెట్టాడు.

"ఊర్కే కబుర్లు చెప్పక, నేను చెప్పేది జాగ్ర త్తగా విను." మామయ్య లేచి తిన్నగా కూర్చొని మొదలెట్టాడు: "రేపు ఆదివారం యిక్కడికి మంత్రిగారొస్తున్నారు. ఆయనా, నేనూ గాంధీ గారి టైంలో ఒకే జైల్లో పక్కపక్క గదుల్లో మకాం. ఇద్దరికీ అక్కడే బాగా జతకలిసింది. ఆయన చాలా గొప్పవాడు, ఖచ్చితమైన మనిషి. ఆ తర్వాత యిద్దరం ఉమ్మడిగా చాలా సత్యాగ్రహాల్లో పాల్గొన్నాం. ఉత్తర హిందూదేశమంతా ఇద్దరం కలిసి తిరిగాం. అయిందా ! ఇప్పుడిక్కడి కాయన రెండు రోజులు విశ్రాంతికని వస్తున్నారు. మొన్నలా ఢిల్లీకి పోయినప్పుడు కలుసుకున్నాను. ఇన్నాళ్లైనా, తనిప్పుడు పెద్దపదవిలో ఉన్నా, పాపం, చాలా మర్యాదగా, నిరాడంబరంగా గౌరవించాడు. ఏదో పిచ్చాపాటీ మాట్లాడుకుంటూంటే ఆయనొక మంచి



నమ్మకస్తుడైన పర్సనల్ సెక్రటరీకోసం వెతుకుతున్నట్టు తెలిసింది. నువ్వెంత ఖడుద్దాయివైనా లాయరు వనిపించుకుంటున్నావు గాబట్టి, ఏ సంగతి గుర్తుకొచ్చి వెంటనే చెప్పాను. ఆయన అంతకన్నా కావల్సిందేమిటన్నట్టు, చాలా ఘుదయ్యారు. రేపిక్కడికి వచ్చినప్పుడు చూస్తారని పిలిచా నిన్ను. నువ్వు కాస్త వళ్లు దగ్గరపెట్టుకుని పెద్దమనిషిలా నడ[illegible], ఆయనున్న నాలుగు రోజులైనా!''

మామయ్య లార్డ్ కర్జన్లా శీవిగా ఏకబిగిన దంచి మాట్లాడేసి, ఇంక చెప్పాల్సిందేంలేదన్నట్టు ఊరుకున్నాడు. గోపాలం బిక్కచచ్చిపోయి తలొంచుకున్నాడు. కాసేపంతా నిశ్శబ్దం.

"[illegible]యన కుద్యోగమెందుకు నాన్నా! ఇప్పుడేం తక్కువైందని వాళ్లవెనక, వీళ్లవెనక పడి తిరగడం?''

రాధ నాన్నని సవాలు చేసింది.

గోపాలం రాధకేసి చూడకుండానే మనసులో కొన్నివేల కృతజ్ఞతలు, ఇంకెన్నో అవీ ఇవీ ఇచ్చుకున్నాడు; ఇంతటాపద సమయంలో అడక్కుండానే శరణిచ్చినందుకు.

"ఎందుకంటావేం తల్లీ! మామయ్య గడించి పడేసింది ఉందే అనుకో. అయితేమాత్రం ఇంత మంచి అవకాశాన్ని జారవిడుచుకోడం ఎందుకు? ఆ మహానుభావుడి వెనకాల తిరిగితేనన్నా కాసిని మంచి గుణాలు అలవడతాయేమో! కోర్టుకెళ్లి మెమ్మెమ్మే అనడం తప్పించి ఇంకో మాట రాదాయెను! ఇంకెంత సేపూ కోర్టు వరండాల్లో, కాఫీహోటళ్లలో, చెట్లకింద బాతాఖానీ కొడ్తూ 'వాళ్లు బాగున్నారు' 'వీళ్లు బాగున్నారు' అంటూ వ్యాఖ్యానాలు చెయ్యడం, గ్రామ ప్రదక్షిణం తప్ప, వేరే పనేముంది? అంతకన్నా కాస్త ఇది అన్ని విధాలా ఉపయోగపడే మార్గం!'' మామయ్య రాధతో మాట్లాడుతున్నప్పుడు పిడుగులు కురిపించడు సరి కదా; వన్నెంత మెత్తగా; మొగం చిట్లించి కాస్త పరుషంగా మాటాడితే కూతురెక్కడ కందిపోతుందో అన్నంత మంచిగా మాట్లాడతాడు.

రాధ ఇంకేమన్నా చెబుతుందేమోనని ఆశగా చూశాడు గోపాలం. రాధ మాట్లాడలేదు. గోపాలానికి రాధమీద బోలెడు కోపమొచ్చింది. కసిదీరా బుగ్గలు మెలేయాలనుకున్నాడు.

"ఆ తర్వాతేమైనా, ముందర పోనీ; ఆయన దగ్గర కాస్త బుద్ధిమంతుడని మాటదక్కించుకోగోపీ!'' మామయ్య చివరి మాటలు ఖచ్చితంగా అనేసి వెళ్ళిపోయాడు బైటికి. మామయ్య కొంచెం తగ్గినట్టు కనబడినా లోపల ఇదివరకటంత గట్టిగానూ ఉన్నట్టు తెలుస్తూనే ఉంది. గోపాలం నెమ్మదిగా రాధదగ్గిర చేరి బతిమాలుతున్నట్టు చెంపలు నిమురుతూ అడిగాడు.

"ఎలాగే పాపాయి, ఇంత గండం వచ్చిపడ్తుంటే దమకోలేదు!''

"ఎందుకురా ఏడుస్తున్నావంటే 'ఎల్లుండి మా వాళ్లు కొడతా'రన్నాట్ట! అలా ఉంది మీ ధోరణి!'' రాధ వక్రోక్తితో సహాయ—నిరాకరణ చేసింది.

గోపాలం విసురుగా బయటికెళ్ళి, తోటలో తలొంచుకొని, శ్మశానం సీన్లో హరిశ్చంద్రుడిలా విషాదంగా అడుగులు వెయ్యసాగాడు.

గౌరవ మంత్రిగారిని "అచ్చం గాంధీ'', "శుద్ధ ఖద్దరు'', "పెద్ద వకోడి'', అవటాని, ఎవరి స్థాయిలో వాళ్లు పిల్చుకుంటూంటారు. ఎనభైఏళ్ళ ముసిలి. పొగ పీల్చరు, వేడి పానీయాలు ముట్టరు, పరస్త్రీలని కన్నెత్తి చూడరు, బద్ధకం అనేది ఎరుగరు, సహించరు—ఇంకా తనలాంటి నడుచువాళ్లకి సరిపడని ఎన్నో లక్షణాలున్నాయి. వాటన్నిటినీ తనాచరించి ఊరుకుంటే బాగుణ్ను. ఆయన వాటిని దేశంలో ప్రచారంచేసి, సంఘాన్ని ఓ అరగజం ఉద్ధరించాలని కంకణం కట్టుకున్నారు. సరే, ఇంక వెంటనున్నవారు తప్పనిసరిగా ఆయన్నన్నిట్లోనూ అనుసరించాల్సిందే. ఆ మంత్రిగారి ఆంతరంగిక కార్యదర్శి అయితే ఇంకేముంది! ఈ గోపాలం చచ్చిపోయి, మరో కొత్త వ్యక్తి అవతరిస్తాడు. గోపాలం గుండె ఆలోచించినకొద్దీ పసిఫిక్ మహాసముద్రంలోతుకి దిగిపోతోంది.

— 43వ పేజీ చూడండి

# కార్యేషు మంత్రీ

25-వ పేజీ తరువాయి

"హలో ఓల్డ్ ఫెలో, ఏమిటిక్కడ షికార్లు చేస్తున్నావు? నిన్ను కూడా పట్టాడా ముసలాడు?" ఎదురుగ్గా ఓ గుబురుమధ్య సిగరెట్ పొగల్లో అలుక్కుపోయినట్టున్న మొగ మొకటి మొలిచి పలకరించింది.

"నిజంగానే!" గోపాలం కళ్ళు నులుముకుంటూ ఆశ్చర్యం వెలిబుచ్చాడు.

జయరాం! ఎక్కడో ఉండాల్సిన జయరాం! ఇక్కడి కెలా వచ్చాడు......? "పోనీలే, ఎలాగోలాగ వచ్చాడు. ఈ చీకట్లో ఆశాజ్యోతి, వెలుగు కిరణం మొదలైనవాటిలా తళుక్కుమన్నాడు!" ఆనందించాడు గోపాలం.

జయరాం, గోపాలం మద్రాసులో ఓ రూంలోనే ఉండేవాళ్ళు. జయరాం ఆనర్సు, గోపాలం బి.ఎ. తర్వాత జయరాం ఓ పిల్ల—కాలేజిలో లెక్చరర్‌గా చేరాడు. అతగాడి కథంతా చెప్పాలంటే చాలా అవుతుంది. టూకీగా—

జయరాం చాలా తెలివైనవాడు. లెక్చరర్‌గా ఉన్న రోజుల్లోనే తనకన్న సీనియర్ లెక్చరర్ ఒకామెని ఎంతో విశాల హృదయం చూపెట్టి పెళ్ళాడేశాడు. ఆమెకి కాలేజిలో చాలా పెద్ద పేరుంది. కాబట్టి జయరాం పేరు కూడా అదే స్థాయికి పెరిగిపోయింది. అయితే రాగిణి పర్మనెంటు, జయరాం టెంపరరీ.

జయరాం ఈ మారుమూల పల్లెటూళ్ళో కెలా వచ్చాడో గోపాలానికి అర్థంకాలేదు. రకరకాల ఆలోచనలు ముసురుకున్నాయి. వాటన్నిటి మాటెలా ఉన్నా, సమయానికి, ఈ ఉన్న ఇబ్బందు లన్నిటి మధ్యా ఓ పాత ఆప్తమిత్రుడు, సానుభూతిగల ఓ హృదయంతో తారసిల్లడం ఎంత అదృష్టం!

పరమానందభరితుడై అమాంతం కౌగలించుకున్నంత పని చేశాడు గోపాలం.

"ఇక్కడెలా మొలిచావు జయరాం? రాగిణెక్కడికెళ్ళింది? మీకు మగపిల్లాడని విన్నాను! ఎక్కడున్నాడు? నీ పోలికా, రాగిణి పోలికా? అన్నట్టిప్పు డెన్నేళ్ళు?..." గోపాలం ప్రశ్నలు పరంపరగా కురిపించాడు.

"ఒరేయ్! అన్ని ప్రశ్న లొక్కసారి అడిగితే ఎలాగరా? అవన్నీ అలాఉంచి, నా విడుపేదో నే నేడుస్తాను. దానిలో నీ క్కావల్సిన సమాధానాలు నీవు వెతుక్కో. నేను, రాగిణి ఆరేళ్ళ క్రితం పెళ్ళి చేసుకున్న సంగతి నీకు తెలుసనుకుంటాను. టుప్పీకిప్పుడు అయిదేళ్ళు!

"టుప్పీ ఏమిట్రా మరీ ఇంగ్లీషుదొరలాగ!"

"దొరా కాదు, ఏమీకాదు. ఆవిడ, ముందర వాళ్ళ నాన్నపేరుపెట్టాలని పట్టుబట్టింది. ఆయన పేరు వెంకటప్పయ్య......చెప్పేది విను. టుప్పీతర్వాత పిల్లల్లేరు. అయిందా! అక్కడి కది క్లోజు. రాగిణికి అమెరికాలో మూడు నెలలు కాలేజీలన్నీ తిరిగి రావడానికి

ఎవరో దిక్కుమాలినాళ్ళు స్కాలర్‌షిప్ ఇచ్చారు. ఆవిడలా "విజ్ఞానయుగంలో లలిత-కళాబోధ చేయు టెట్లు" అనే బృహదంశంమీద పరిశోధించడానికి వెళ్ళా, టుప్పీని, ఓ అయిదువందల్ని నా మొగాన పడేసింది. నా ఉద్యోగం కాలేజి తెరుచుకున్నప్పుడు తెరుచుకుని, మూసేసినప్పుడు మూసుకుపోతుందని నీకు తెలుసనుకుంటాను. ప్రస్తుతం నిరుద్యోగి నన్న మాట...... ఈ రెండూ అలా ఉంచు. నేను రమ్మీలో అఖండ మేధావినన్న సంగతి నీకు గుర్తుండాలి. ఆవిడ వెళ్ళిపోయాక కాలక్షేపానికని రెండురాత్రులు, పగలూ క్లబ్‌లో కూర్చొని అదే పనని ఆడితే, చివర్న జయుట పడ్డానికి ఈ అయిదువందలూకాక, మరో ముప్ఫై అప్పు పుచ్చుకోవాల్సొచ్చింది. 'ఏం దారిరా భగవంతుడా!' అని గజేంద్రమోక్షం పద్యాలు అప్పజెప్తుంటే ఈ ముసలాడి ప్రకటనొకటి పత్రికలో కనిపించింది. 'ఒత్తిబండ, మొద్దు, మొండి అయిన పదమూడేళ్ళ కుర్రాడికి ట్యూషన్ చెప్పడానికి సమర్థుడైన ఉపాధ్యాయుడు కావలెను. ఇంటిదగ్గ రేఉండి కుర్రాణ్ణి జాగ్రత్తగా తర్ఫీదు చెయ్యాల్సుంటుంది. ఇష్టమైనవాళ్ళు ఇక్కడికొచ్చి వివరాలు మాట్లాడుకోవచ్చు' అని. మనకన్నా సమర్థు డెక్కడుంటాళ్ళే అని వచ్చేశాను".

"టుప్పీనేంచేశావు?"

"ఏదో అనాథ శరణాలయంలో చేర్పించేశాను!..... నర్లేగాని నాకు పోటీ ఏంరా నువ్వు?"

"నా ఖర్మగాలి, నాకు ట్యూషన్ గతేమిట్రా! నువ్వు ముసలాడనే పెద్దమనిషి చిన్నప్పుడు నా గార్డియన్—అనే—మేనమామ. ఇప్పుడు మామగారు. ఆయనకి నే నొకే ఒక ముద్దుల్లల్లుణ్ణి."

"ఎదట లేడు కాబట్టి ముసలాడని ఊరికే అన్నానుకాని, నిజంగా మా దొడ్డ మనిషిరా! అంత మెత్తని మనసు, విశాల హృదయం......మరి, ఇంకా అంత పెద్ద కళ్ళు ఇంకెక్కడా చూడలేదనుకో?" జయరాం ఎందుకన్నా మంచిదని ప్లేటు ఫిరాయించాడు.

"ఏడిశావులేగాని, ఇంతకీ ఎవడికిరా నువిక్కడ్డ చదువు చెప్పేది?"

"అతని పేరేదోఉంది. వెంకటసత్యవర వీర విజయబాల నరసింహ........ఇలాంటివే పదో పన్నెండో విశేషణాల తర్వాత మోహన్‌దాస్‌కరమ్‌చంద్‌గాంధీ. కాని, అంతా 'నాని' అనిలా ఉంది పిలుస్తారు."

"నానీకా!" గోపాలం పెద్ద 'షాకు' తిన్నట్టు గొల్లుమని పొపుగంట పన్ని, "నానికిట్రా నీవు చదువు చెప్పేది! నీ చేతులు కాళ్ళు పగ్గైరా ఇది వరకున్నన్ని ఉన్నాయోలేదో రోజూ పొద్దున్నా సాయంత్రం చూసుకుంటున్నావా?"

"నువ్వంటున్న దెందుకో తెలుసుగాని, మేమిద్దరం శాంతియుత సహజీవనం అనే ఉన్నతాదర్శం ఆధారంగా ఓ ఒడంబడిక చేసుకున్నాం. అతని దారి అతనిది. నా దారి నాది. ఇద్దరంమటుకు చాలా చక్కగా నెగ్గుకొస్తున్నట్టు ఆయనముందు కనబడాలి.....అన్నట్టిదంతా నువ్వాయనకి చేరెయ్యవుకదా! ఈ నెలన్నరా ఎలాగోలాగడిచిపోనియ్యరాబాబూ! పుణ్యముంటుంది."

"నే నేం మా మామయ్య గూఢచారి ననుకున్నావేంరా నీ కబుర్లన్నీ చేరెయ్యడానికి; ఫూల్! నానీ ఇప్పుడేమయ్యాడు, కనబడ్డేం?"

"ఇప్పుడు నానీ, నేనూ కలిసి మీ మామయ్య దృష్టిలో ఇక్కడి కిటువైపు నాలుగుమైళ్ళ దూరంలోఉన్న ఆక్విడక్ట్‌మీదకి విజ్ఞానయాత్రకి వెళ్ళాం. కాని, నిజంగా, అటువైపు ఆరుమైళ్ళదూరంలోఉన్న

"హిస్ మాస్టర్స్ వాయిస్"
H. M. V.
క్రొత్తమోడలు రేడియోలు
పనిచేయుటలోను, శ్రావ్యములోను
శ్రేష్ఠమైనవి
"లిటిల్ నిప్పర్" AC/DC
మోడలు-5270 ధర రు. 250/-
"7 ట్రాన్సిస్టర్ - కాస్మోపాలిటన్"
మోడలు-5760 ధర రు. 350/-
(ఎక్సైజు, స్థానికపన్నులు అదనం)
అనేకరకముల రేడియోలు, స్పేర్ పార్టులు
లభించును
మాధవ & కో,
పార్కురోడ్ : విజయవాడ-1.

మరికొళుందు
మరిన్ని 16 ఇతర పరిమళ ద్రవ్యాలు
4 శాంపిల్ సీసాలకుగాను నేడే
రూ. 1-50 మణియార్డరుద్వారా పంపండి
Cunega
కునేగా
కునేగా . అడయారు . మదరాసు.20

# స్వప్న బాల

**టి. రామకోటేశ్వరరావు**

స్వప్నాలలో తేలిపోయేటి ఓ బాల!
అందాల లోకాలు అందుకుండే వేళ
చిరునవ్వు మోముపై చిందుత్రొక్కే హేల
ప్రణయసుధ మోవిపై వెల్లివిరిసెడి లీల
నీలోన నీవేమొ పాడుకుంటే చాల?

అందాలు చిందేటి స్వప్నాల బాల
నా జీవితారామ పికమవై నావేల?
నా హృదయ వీణ నిటు మ్రోగింతువేల?
నాలోన నేనేమొ పరవశించే వేళ
సాక్షాత్కరింతువే నా ప్రేమగోల!

నా బ్రతుకు వెన్నెలా! నా మాట వినవా?
కన్ను తెఱచినమాత్ర కరగిపోయితివా!
చూపులో ప్రణయమా! పలుకులో మురిపెమా!
తీపి కారపు బ్రతుకు చూపింప నేస్తమా!
కన్ను తెఱచినమాత్ర కరగిపోయితివా!

# కార్యేషు మంత్రి

ఓ తాటాకుల టాకీసులో ఇక్ష్వాకులనాటి టార్జాన్ మాట్నీ చూస్తున్నాడు వాని. అతడి పరువు నిలబెట్టడానికి మన మీగుబుర్లో అజ్ఞాతవాసం. అఫ్‌కోర్సు మన కిక్కూ ఓ పుస్తకాల్తో బాగానే కాలక్షేపం అవుతూందనుకో!"

"ఏమిట్రా ఈ పుస్తకాలు! అగాథ క్రిస్టీని చదువుతున్నావని మామయ్యకి తెలిస్తే నీ వీపుమీద చాకిరేవు పెట్టేస్తాడు తెలుసా! వ్రిరివేషాలెయ్యక జాగ్రత్తగా ఉండు."

"ఆ ముచ్చటా తీరింది. ఆయన కాస్తా ఓ సుప్రభాతాన కుమారరత్నం ఎంత అఖండంగా చదివేస్తున్నాడో అని మేడంతా ఎక్కి మనవాడి గదిలో జొరబడ్డాడు. అక్కడ ఇతగాడు టేబిల్ మీద కాళ్ళుంచి, కుర్చీలో సాగిలబడి, లంక పొగాకు నాటుచుట్టతో చక్రభ్రమణం జరుగుతుందా, లేదా! అని పరిశోధిస్తున్నాడు. ఇంకేముంది! ఆతన్నేం చేశాడో తెలియదుగాని, నన్ను పిలిచి ఒకటే వరసని పాఠం చెప్పాడు; అసలు నేనిం మాట్లాడడానికి తావియ్యకుండా, మొత్తానికి సారాంశం ఇది: మొదటిసారి కాబట్టి, ప్రాణాలు దక్కించుకున్నావు. ఇంకోసారిలా జరిగితే డొక్క చీరేస్తానని. అదలా ఉంటే, తను చుట్టలు, సిగరెట్లు కాలుస్తున్నట్టు తండ్రితో రిపోర్టు చేశానని ఇతగాడొచ్చి నామీద విరుచుకుపడ్డాడు......బలే ఉందోయ్, మొత్తానికి! ఏమైతేనేం కాని, ఇంకో నెలా పదిహేను రోజులు! ఆవిడ తిరిగొస్తుంది. అంతదాకా ఎలాగోలాగ తల కాపాడావంటే బతికి బయటపడ్తాను. ఆ తర్వాత వెయ్యి జన్మలు వరసాగ్గా నీ కడుపున పుడ్తాను!"

తన సమస్యలన్నీ తీర్చిపారేస్తాడనుకున్న జయరాం మరో సమస్య చేర్చాడు. అసలు నాని బారినుంచి తనని కాపాడుకోలేక ఛస్తుంటే ఇతగాడు ఇందులోకే వచ్చి ఇరుక్కున్నాడు! ఇదేదో "హుష్ కాకి" అంటే ఎగిరిపోయే వ్యవహారంకాదు. ఎంతో మేధస్సు, అనుభవం వినియోగించాలి. రాధ విందులో ఇరికించడం చాలా అవసరం.

"అరే జయరాం ! ఎందుకైనా మంచిది. 'మిత్రరత్నాల' మని ఆయనతో ఏడవకు. నువ్వేదో గొప్పగా అనుకున్నా, విన్న వెంటనే నాలుగు తన్ని గెంటేయగలడు ! ఆయనెదురుగ్గా నేను కనబడినా అసలెవ్వడూ చూడనట్టు నడుచుకో." గోపాలం హితోపదేశం చేశాడు.

అన్నట్టుగా ఆదివారం దిగారు మంత్రిగారు. వెనకాల ఆయనకు కాబోయే అల్లుడు, ఇద్దరు ముగ్గురు గుమాస్తాలు, నలుగురయిదుగురు సేవకులు—అంతే సిబ్బంది.

మంత్రిగారి వటాలానికి వెనకాల చిన్నమేడ పూర్తిగా ఇచ్చేసి, ఆయనకి మాత్రం తన గదిలోనే అన్ని యేర్పాట్లు చేశాడు మామయ్య.

మామూలు తతంగమంతా అయ్యాక ఉదయం తొమ్మిది గంటలవేళ గోపాలాన్ని రమ్మంటున్నారని పిలుపొచ్చింది.

గోపాలం వెళ్ళేసరికి, మంత్రిగారు, మామయ్య మతాల సమానత్వం, భాషా రాష్ట్రాలవల్ల నష్టం, కాంగో, నిరాయుధీకరణ మొదలైన జాతీయ, అంతర్జాతీయ విషయాలమీద ఏమేమిటో మాట్లాడుకుంటున్నారు. అవన్నీ గోపాలం తలమీద తాటిచెట్టుపైనుంచి పోతున్నాయి.

"ఇతనేనండి మా అల్లుడు. తండ్రి గడించి పెట్టింది వందేళ్ళకి సరిపడగా ఉంది. అందుకని ఎవడన్నా పుణ్యానికి నాలుగక్షరముక్కలు చెప్తానన్నా 'నాకు చదువెందుకని ఎగ్గొట్టాడు. ఇప్పుడే దన్నా ఉద్యోగం చేసుకుని, నీ కాళ్ళమీద నువ్వు నిలబడ్డం నేర్చుకోరా' అంటే నాకు ఉద్యోగమెందుకంటాడు !" మామయ్య పరిచయం చేశాడు.

గోపాలం అంతటి ధీరుణ్ణి నేనే చూస్నట్టు మందస్మిత వదనుడై నమస్కరించాడు.

"ఉద్యోగం పురుష లక్షణం అన్నారు నాయనా ! గాంధీగారేమన్నారో తెలుసా ! సోమరితనం అన్నది ఈ దేశంలో ఉన్నంతకాలం ఈ దేశానికి ముక్తి లేదన్నారు. ఆయన రాట్నం ఇచ్చిందందుకే. ప్రతి ఆడా, మగా—అంతా వయోభేదం లేకుండా ఏదో పని చేసి, ఈ సోమరితనాన్ని పారద్రోలాలి. అప్పుడే దేశానికి అభివృద్ధి, అభ్యుదయం .... ఈ నాడు చంద్రమండలానికి, ఇంకా పైకి రాకెట్లు, వ్యోమనౌకలు పంపగలుగుతున్నారంటే ఎంచేతంటావు?" మంత్రిగారి ఉపన్యాసం పయోగదా జలపాతంలా సాగిపోతోంది.

గోపాలం నరకంలో శిక్ష అనుభవిస్తున్నవాడిలా, అలా చెవులు, గుడ్లు అప్పగించి కూర్చున్నాడు. కాసేపటికి మంత్రిగారు మామయ్యవైపు తిరిగి, మాట్లాడం మొదలెట్టడంతో సంభాషణ బెర్లిన్‌గోడ, నగ్గిరాలమీదికి మళ్ళింది. గోపాలం నెమ్మదిగా 'హమ్మయ్య' అనుకుంటూ

జారుకుని తోటలో కరత్యానంగా నడవడం మొదలు పెట్టాడు.

ఉన్నట్టుండి దభాల్న ఎవరో పెద్ద శబ్దంతో మీదపడ్డం, తను వెర్రికేకొకటిపెట్టి నేల కూలడం క్షణంలో జరిగాయి. దులుపుకుని లేస్తుంటే వకాలున నవ్వుతూ, వాని దూరంగా నిలబడ్డాడు.

“ఏం బావా! ఆ ముసలాడికి నీకూ ముడేట్టేస్తాట్టగా నాన్న .... పాపం! అక్కయ్య చెప్పిందిలే అంతా!”

“ఏడిశావు గాని, మరి వెధవ మోట హాస్యాలు మువ్వూ! ఏమిట్రా అలా మీదపడ్డం.” గోపాలం మెత్తగా విసుక్కున్నాడు.

“నే నా చెట్టుమీంచి ఈ చెట్టుమీదికి తాడట్టుకుని జవ్‌మని దూకడం ప్రాక్టీసు చేస్తుంటే మధ్య నిన్నెవడు రమ్మన్నాడు.”

“అది పోనిలే కాని, పాపేం చేస్తుందిరా, వాని!”

“అక్కయ్యనికూడా నీ దగ్గరికి రానీయకుండా చేశాడా నాన్న! అసలు వాన్నింత మరీ ‘విలన్’యి పోయాడేం, బావా!”

“ఆ ఏడుపేదో తర్వాత యుగళంగా ఏడుద్దాంలే కాని, అసలిప్పు డక్కయ్యెక్కడుందో చెప్పు.”

“ఇంతపెద్ద హావేలీలో ‘అఫ్టరాల్’ ఓ అయిదడుగుల రెండంగుళాల మనిషి ఎక్కడుందంటే ఏం చెప్పను! అయినా నీ కీ కబుర్లన్నీ చేరెయ్యడానికి నేనేం నీ బ్రటోతు ననుకున్నావా!” వాని రెచ్చిపోయాడు.

గోపాలాని కేం తోచలేదు. కష్టాలన్నీ కలిసి కట్టుగా వస్తాయంటారు; ఇదే కాబోలు!

ఆ సాయంకాలం.

మంత్రిగారి కాబోయే అల్లుడికి రమ్మీ అంటే విడతెగని మోజాట. అతగాడి కాలక్షేపానికి ఇద్దరు గుమాస్తాలు, జయరాం ముక్కలు పంచుతూ కూర్చున్నారు. ఈ అత్యాచారం కళ్లెదుట భరించలేక, మామయ్య బయటెక్కడో పనుందని వంకబెట్టి వెళ్లిపోయాడు. అయినా, గోపాలానికి వాళ్లతో చేరడానికి దమ్ములు చాల్లేదు.

మంత్రిగారు పెద్దతోటలో విహారాని కెళ్లారు. మంత్రిగారు పూర్వాశ్రమంలో గొప్ప కవి, రసపిపాసి, కళారాధకుడు; ప్రేమకథ లెన్నో రాసినవాడు. ఇప్పటికీ ఏకొద్దిగానో రసహృదయుడు.

పెద్దతోట, మేడఉన్న చిన్నతోట ఆనుకుని వేరే పెద్ద కాంపౌండులోఉంది. నిమ్మ, బత్తాయి, నారింజ, మామిడి, పనస వగైరా చెట్లెన్నో దాన్నిండా అడివిలాగున్నాయి. ఆతోటకంతకీ మధ్య ఓ పెద్ద మోట బావి. మోటబావిచుట్టూ రకరకాల పూల మొక్కలు. కొంచెం అవతలగా చిన్న బోనులాంటి గది. అందులో ఓ కోతిని పెంచుతున్నాడు మామయ్య; చాలా పొగరుబట్టిన కోతి. కనబడిన మనిషినల్లా పీకి పారేస్తుంది. ఆ ప్రక్కన ఓ ఒంటిగది డాబా. ఆ డాబాపైకి క్రమెట్లనిచ్చెనలాంటి దొకటుంది.

మంత్రిగారు ఏకాంతంకోసం, ఇంకెవర్నీ రావద్దని ఒక్కరే అక్కడికివెళ్లి డాబామీద పెంపోఫిలో సొగిలబడి, మధురస్మృతుల్ని నెమరేసుకుంటున్నారు.

రమ్మీ జోరుగా సాగుతోంది. గోపాలం, మధ్య మధ్య నలపోలిస్తూ జయరాం ముక్కల్లోకి చూస్తున్నాడు. ఇన్నాళ్లతర్వాత మళ్లీ ముక్కల్ని పట్టాడేమో జయరాం—ఇంక బయటి ప్రపంచాన్నిమర్చిపోయి ఆడేస్తున్నాడు. రమ్మీలో దిగితే జయరాం పిడుగు నెత్తిమీదపడ్డా కదలడు, ముక్కల్ని వదలడు.

రాధ తలుపుచాటునుంచి గోపాలాన్ని రమ్మని సైగ చేసింది. ఆ మొగంలో ఏదో కొంపమునిగిందన్న ఆత్రం చూసి, తడబడి ఏం, ఏమిటంటూ ఖంగారుగా అడుగుతూ వెళ్లాడు.

“మంత్రిగారు తోటలో ఒక్కరే ఉన్నారు. వాసీ ఇప్పుడే అలా వెళ్లాడు. ఏం అఘాయిత్యం చేస్తాడో? మీ స్నేహితుణ్ణి కొంచెం జాగ్రత్తపడమనండి. లేకపోతే మీరైనా వెళ్ళండి”

గోపాలానికి వణుకు పట్టుకుంది. జయరాం చెవిలో రహస్యంగా పరిస్థితి వివరించబోయాడు. కాని, జయరాం బుర్రలో కేదీ జొరడంలేదు.

“పోనిద్దూ”, “ఏడవనీ”, “చావనీ”, “డోంట్ కేర్”, “హుష్, డిస్టర్బ్ చెయ్యకోయ్!” గోపాలం చెప్పిన విషయాలన్నిటికీ జయరాం అవే సమాధానాలు చెప్పాడు.

ఇంక చేసేదిలేక తనే బయల్దేరాడు గోపాలం. తోటలో అడుగుపెట్టేసరికి రకరకాల స్వరాలు వినబడుతున్నాయి. చెక్క భజనలా, రాక్ అండ్ రోల్ పాటలా, రేడియో జానపద గేయ ప్రసారంలాగ రకరకాల ధ్వనుల్తో, శబ్దాల్తో, మేళవింపుల్తో కేకలు, అరుపుల్లాంటివి వివిధ స్థాయిల్లో వినబడుతున్నాయి. ఏదో ట్రాజెడి జరిగిందని పరుగెత్తాడు గోపాలం.

డాబామీద మంత్రిగారు వాల్ట్జు, ట్విస్ట్, కథాకళి వగైరాల మిశ్రమాన్ని అభినయిస్తున్నారు పై ధ్వనులసాయంతో. మామయ్య ఇంతకాలం భక్తితో పెంచుకుంటున్న రామభక్త హనుమాన్ను ఆయనతో చెలగాటాలాడుతోంది. పక్కన దగ్గరగా వంగిన మామిడికొమ్మనుండి పెద్ద పెద్ద తేనెటీగలు లక్షలకి లక్షలు ఝమ్మంటూ మంత్రిగార్ని చుట్టుముట్టాయి. అంతా బీభత్సంగాఉంది.

డాబాకింద ఆయన కెదురుగ్గా నిలబడ్డ గోపాలానికి మంత్రిగారి గానం, నృత్యం చూసి నవ్వాగిందికాదు.

“చేసిందంతాచేసి, పళ్లికిలిస్తావేమోయ్! ఆ నిచ్చెనెక్కడ దాచావో, తీసుకొచ్చిలా తగలెయ్యి!” మంత్రిగారు ఉగ్రుడై ఉరిమారు.

చుట్టూ పరుగెత్తాడు గోపాలం. నిచ్చెన కనబడలేదు. ఇప్పుడే వస్తానుండండని ఇంటికొచ్చి నౌకర్ని మరో నిచ్చెనిచ్చి పంపేదాకా గతిలేకపోయింది.

* * *

“ఎలాగే పాపా! పాపం జయరాం ఉద్యోగం పోయినట్టే! మామయ్య రాగానే, వాని చేసిన అల్లరంతా ఆయ నెలాగూ చెప్తాడు. జయరాం దెబ్బలు తగలకుండా తప్పించుకుంటే చాలు!......”

“ఆయనకేం ఫర్వాలేదు. ముందర మీ రిక్కడ్నుంచి ఉడాయించండి. నాన్నొచ్చేలోపల.”

“ఏం?”

“వాని ఆయనక్కనబడకుండాచేసి పారిపోయొచ్చాడు. మీ రాయనెదటబడి నవ్వారు. ఆ అల్లరంతా మీరే చేశారనుకుంటున్నా రాయన.”

“ఓరి బాబోయ్! అయితే, ఏం దారిప్పుడు!”

“ఎందుకంత ఇదయిపోతారు! దరిద్రపు ఉద్యోగం పోగొట్టినందుకు కాస్తైనా కృతజ్ఞత చెప్పడం మానేసి! ......అంతా సిద్ధంగా ఉంచాను, ఇలా దొడ్డి దారిని వెళ్ళిపొండి.”

“మరి నువ్వో!”

“ఈ సద్దంతా అణిగాక, నాన్నని కొంచెం శాంత పర్చి, వస్తాను”

గోపాలం హడావిడిగా రాధకి కృతజ్ఞతెలా చెప్పాలో చెప్పేసి పారిపోయాడు. ★

